
మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
అమరావతి

| | | |
|---|---|---|
| ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు |
| పల్నాడు | బాపట్ల | ప్రకాశం |

సోమవారం 13 ఏప్రిల్ 2026 పేజీలు : 8

# హద్దులను చెరిపేస్తున్నారు..
# అమాత్య పదవులు కొట్టేస్తున్నారు..!!

- "పల్నాడుకు ఆది నుంచి అన్యాయమే"
- పల్నాడు పేరుతో అమాత్య పదవులను కొట్టేస్తున్న 'పేట' నేతలు
- సమాజికంగా మంత్రి పదవులు ఎగ్గొడు తోన్న పార్టీలు
- పల్నాడు అభివృద్ధి కావాలంటే మంత్రి పదవులు ఉండాలి
- అభివృద్ధి కోసం నిరంతరం పాటు నేతలకు గుర్తింపు ఇవ్వాలి
- మంత్రి పదవుల కోసం పోరుబాట పట్టాలని యోచన







**అమరావతి, పొలిటికల్ బ్యూరో (మనసులో మాట)**

మారుతున్నాయి. ప్రజల ఆలోచనలు మారుతున్నాయి. తమ ఉనికిని చంపేసి స్థానికేతరులు అమాత్య పదవులు పొందుతున్నారు. పల్నాడు సరిహద్దులు చెరిపేసి పల్నాడేతరులు పదవులు కొట్టేస్తున్నారన్న భావన పల్నాడు ప్రజలలో వ్యక్తమవుతోంది. స్వాతంత్రం వచ్చింది. మన పాలన మొదలైంది. రాజకీయం మొదలైంది. పల్నాడు ప్రజల అవిద్య,అమాకత్వాన్ని ఆసరాగా చేసుకుని స్థానికేతురులు పల్నాడు పేరుతో అమాత్య పదవులను పొందుతున్నారు. ఐదు దశాబ్దాల నుంచి పల్నాడు పేరుతో పదవులను కొట్టేస్తూ వాటి ద్వార వారి ప్రాంతాలను అభివృద్ధి చేసుకుంటున్నారే కాని పల్నాడు అభివృద్ధి పాటు పడలేదన్నా భావన వ్యక్తమవుతోంది. రాజకీయంలో మార్పు చేసుకుంటోంది. కొత్త యువరక్తం వస్తోంది. ప్రాంతీయాభిమానం కొలమానంగా జరుగతోన్న నేపధ్యంలో మా ప్రాంత అభివృద్ధి కోసం పదవులు కూడా మాకే నేతలకే ఇవ్వాలన్న డిమాండ్ రోజురోజుకు బలపడుతోంది. భారత పార్లమెంట్ పాలన మొదలైన దగ్గర నుంచి పల్నాడు నేతల పదవులను పరిశీలిస్తే ఇప్పటి వరకు ఒకరికి కూడా మంత్రి పదవి లభించలేదు. ఆది నుంచి అన్యాయమే చోటు చేసుకుంటుంది. పల్నాడు పేరు అనేక మంది నర్సరావేపేట నాయకులు మంత్రి పదవులు పొందారు. వారిలో కాంగ్రెస్ నుంచి కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా చేశారు. అదే విధంగా టిడిపి ఆవిర్భావం తర్వాత డాక్టర్ కోడెల శివప్రసాదరావు అనేక మంత్రి పదవలు నిర్వహించారు. 2009 నుంచి 2014 వరకు కాసు వెంకట కృష్ణారెడ్డి మంత్రి పదవి నిర్వహించారు. పార్టీలు సైతం పల్నాడుకు మంత్రి పదవుల ఇస్తున్నామని చెపుతున్నాయే కాని

అసలైన పల్నాడు నేతలకు అమాత్య పదవులు కట్టబెట్టలేదు. ప్రతి పార్టీ సామాజిక సమీకరణంలో పల్నాడుకు ఇవ్వలేక పోయామని చెబుతోంది.ఆర్థిక, సామాజిక రాజకీయ కోణంలో అనాది నుంచి పల్నాడుకు అన్యాయమే జరుగుతోంది. పల్నాడుకు ప్రాధాన్యతే ఇవ్వడం లేదన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది.

అమాత్య పదవులకు ఆది నుంచి అన్యాయమే: పల్నాడు ప్రాశశ్యాన్ని ఖండాంతరాలకు విస్తరించిన నేపథ్యంలో కేవలం అది చరిత్రగానే నిలిచి పోతోంది. ఆర్థిక, రాజకీయ కోణంలో పరిశీలిస్తే తిరోగమణ దిశకు పల్నాడు – మిగతా వార్త 2లో



## జర్నలిస్టుల సంక్షేమం కోసం
# ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు**

- సమాజ హితం కోసం జర్నలిస్టులు కృషి చేస్తున్నారు. శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్.
- సమాజంలో జర్నలిస్టుల పాత్ర చాలా ఘనమైనది. కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎం రాధాకృష్ణ
- సమస్యలపై వాస్తవాలు రాస్తేనే పేరు ప్రఖ్యాతలు వస్తాయి. సామాజికవేత్త మాదాసు భాను ప్రసాద్
- జర్నలిస్టు సంక్షేమం కోసమే నిరంతరం కృషి చేస్తున్నాను. వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు

మిగతా 2

# మహనీయుల ఆశయాల స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- చారిత్రక వారసత్వాన్ని చాటిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

**- నరసరావుపేటలో ఘనంగా కృష్ణదేవరాయలు, వంగవీటి రంగా విగ్రహాల ఆవిష్కరణ**



**పల్నాడు,ఏప్రిల్ 12 ,( మనసులో మాట):** నరసరావుపేట పట్టణంలోని బరంపేటలో మహావీరుల విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయలు, ప్రజా నాయకుడు స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహాలను నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన మహనీయుడు శ్రీ కృష్ణదేవరాయలు అని, ఆయన పాలన ఒక స్వర్ణయుగమని కొనియాడారు. అటువంటి గొప్ప చక్రవర్తి విగ్రహాన్ని మన పట్టణంలో ప్రతిష్టించుకోవడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. అలాగే పేదల పక్షపాతిగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా వంగవీటి రంగా గారు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజల గుండెల్లో నిలిచిన ఇలాంటి గొప్ప నాయకుల విగ్రహాలను ఆవిష్కరించడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని తెలిపారు. మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండటమే ఈ విగ్రహాల ఏర్పాటు వెనుక ఉన్న అసలైన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు, బరంపేట నివాసితులు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు. విగ్రహాల ఏర్పాటుకు కృషి చేసిన నిర్వాహకులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేకంగా



అభినందించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోలిశెట్టి శ్రీనివాసరావు .తాడేపల్లిగూడెం శాసనసభ్యులు. కన్నా లక్ష్మీనారాయణ, సత్తెనపల్లి శాసనసభ్యులు.జీడీసీసీ చైర్మన్ ప్రద్డానం హరిబాబు. కిలారి రోశయ్య, మాజీ శాసనసభ్యులు. ఆర్ అండ్ బి డైరెక్టర్ వీరవలి వంశి. జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు. ఆమంచి స్వాములు. పోతుల శంకర్ రాయల శ్రీనివాసరావు, అలశిశెట్టి మోహన్ గారు. కొల్లి ఆంజనేయులు. మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కాస అంజినేయులు, కాపు నాయకులు జనసేన బిజెపి టిడిపి.కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీని తన క్రెడిట్ గా చెప్పుకోవటం

# సిగ్గుచేటు

ఎంపీ కృష్ణదేవరాయలపై

మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి వ్యాఖ్యలు



**దాచేపల్లి, ఏప్రిల్ 12( మనసులో మాట)** పిడుగురాళ్ల మెడికల్ కాలేజ్ తన కారణంగానే వచ్చిందని నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు అనటం సిగ్గుచేటు అయిన విషయమని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. ఇటీవల పిడుగురాళ్ల మెడికల్ కళాశాల సమీక్ష సమావేశంలో ఎంపీ కృష్ణదేవరాయలు తన కారణంగానే పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ వచ్చిందని చెప్పారు. స్పందించిన కాసు మహేష్ రెడ్డి మెడికల్ కాలేజీ విషయమే ఎంపీ కి తెలియదు అన్నారు. వైసిపి తొలి బడ్జెట్ సమావేశంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పెద్ద హాస్పిటల్ లేక ప్రజలు తన యొక్క ఇబ్బందులు పడుతున్నారని, వారి ఆరోగ్యరీత్యా ఇక్కడ మెడికల్ కళాశాల హాస్పిటల్ వచ్చే విధంగా చూడాలని తను కోరానన్నారు. పల్నాడు ప్రజల పై మీద ఉన్న మక్కువతో ఇప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తొలి బడ్జెట్ సమావేశాల్లోనే పిడుగురాళ్ల మెడికల్ కళాశాల శాంక్షన్ చేశారని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. లావు కృష్ణదేవరాయలు ప్రయత్నాలు చేయాలి అంటే కనీసం కేంద్ర ప్రభుత్వానికి లెటర్ అయినా ఉండాలి కదా..? ఇవేవీ ప్రయత్నాలు చేయకుండా మెడికల్ కాలేజ్ క్రెడిట్ ను తాను కొట్టేయాలని చూస్తున్నారని ఇంతకంటే నీచమైన చర్య లేదన్నారు. ఈ అప్పట్లో తన మెడికల్ కాలేజీ అడిగిన విషయాన్ని లెటర్ ద్వారా తెలియజేశానని ఆ లెటర్ ని విలేకరులకు చూపించారు. అభివృద్ధి చేయటానికి ఎవరైనా ముందుకు రావచ్చు. అంతేగాని ఒకరు క్రెడిట్ ని ఒకరు దొంగిలించాలని చూడటం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా అన్ని తెలుసుకొని మాట్లాడాలని ఎంపీ కృష్ణదేవరాయలకు మా గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి సూచించారు.

## డీఎస్పీ చేతుల మీదుగా నగదు ప్రోత్సాహం అందుకున్న పిసీ యానాది



**పల్నాడు, ఏప్రిల్ 12, (మనసులో మాట):** డిఎస్పి హనుమంతరావు చేతుల మీదుగా రివార్డు నగదు కానిస్టేబుల్ యానాది రమణ హోంగార్డు శ్రీధర్ ఆదివారం అందుకున్నారు. ఇటీవల పెదకూరపాడు మండలం పొడపాడు గ్రామంలో జరిగిన చోరీ కేసులో అధికారులతో కలిసి చాకచక్యంగా దొంగలను పట్టుకున్నందుకు డిఎస్పి ప్రోత్సాహంగా రివార్డు నగదును అందించారు. డీఎస్పీ చేతుల మీదుగా రివార్డు అందుకోవటం ఆనందదాయకంగా ఉందని శ్రీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ సురేష్, ఎస్ ఐ గిరిబాబు, రవిబాబు పాల్గొన్నారు.

# అమాత్య పదవులు కొట్టేస్తున్నారు..!!

**- మొదటి పేజీ తరువాయి** వెళుతుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

రాజకీయంగా బలంగా ఉండాలంటే పల్నాడు మంత్రి పదవులు లాంటి కేబినెట్ పదవులు రావాల్సి ఉంది.పల్నాడుకు మంత్రి పదవి అనేది ఇక నుంచి సాంప్రదాయం కావాలి.ఏ ప్రాంతం నుంచి ఇక్కడి వచ్చిన ప్రతినేతను గుండెలో పెట్టుకుని ఆదరించాం. ఇక నుంచైనా మన నేత..మన నాయకుడు అన్న చందంగా వ్యవహరించకపోతే పల్నాడు పేరు చెప్పి స్థానికేతరులే పదవులు పొందుతారు. రానున్న రోజులలో కేబినెట్ కూర్పు కూర్పు జరిగితే పల్నాడుకు మంత్రి ఇవ్వవలసిందే అన్న కోణంలో పల్నాడు ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.ఇక్కడ ఆ పార్టీ ..ఈ పార్టీ అనే తేడా లేకుండా ఏ పార్టీ అధికారంలో ఉన్నా పల్నాడుకు మంత్రి రావాల్సిందేనన్న భావన పార్టీలకు వచ్చే విధంగా పల్నాడు వాసులు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు.

**పల్నాడుకు మంత్రి పదవి ఎందుకు..?**

సజ్జజొన్న కూళ్ళు..సర్పంబును తేళ్ళు..నాగులేటి నీళ్ళు..నాపరాళ్ళు అంటూ పల్నాటి భౌగోళిక స్వరూపాన్ని తన ఆశుకవితతో చిత్రికపట్టిన శ్రీనాధుడు 15వ శతాబ్ధంలోనే పల్నాడు భౌగోళిక పరిస్థితులను చాటి చెప్పారు. గుక్కెడు నీళ్ళ పరితపించనకవి పుంగవుడు పార్వతి చాలును గంగను విడువయ్యా శివయ్యా అంటూ వేడుకున్నాడు. ఇప్పటికే అనేక పల్లెలు అభివృద్ధి కి ఆమడ దూరంలోనే ఉన్నాయి. అదే విధంగా అభివృద్ధికి పరిశ్రమలు చాలా ముఖ్యమైనవి. ఇక్కడ పుష్కలంగా ఖనిజ సంపద ఉన్నప్పటికీ వాటిని సరైన విధంగా మార్చుకునే విధానం ఇప్పటికి తెలిసి వచ్చింది. మంత్రి వస్తే ఇక్కడి సమస్యలు పరిష్కారం అవతున్నాయన్న భావన ప్రజలలో ఎక్కువగా ఉంది. సాగునీటి వ్యవస్థ ఇప్పటికే అతలాకుతలం అయింది. వాటిని సక్రమమైన మార్గంలో పెట్టాలంటే దానికి తగ్గ నేతలు పదవులతో ముందుండాలి. పనిచేసే నేతలకు మంత్రి పదవులు లభిస్తే ఈ ప్రాంతంకు నిధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికీ అనేక ఇరిగేషన్ పథకాలు పెండింగ్‌లోనే ఉన్నాయి. వరికపూడిశెల, వెల్లంటిపాడు, పేటసన్నిగండ్ల లాంటి ప్రాజెక్టు పూర్తి కావల్సి ఉంది.అని కాకుండా ఎవరు అధికారంలో ఉండే సమర్ధుడైన నాయకునికి మంత్రి ఇవ్వాలి. ప్రస్తుతం టిడిపి అధికారంలో ఉన్న నేపధ్యంలో పల్నాడుకు సంబంధించిన ఎమ్మెల్యేలలో టిడిపి సీనియర్ నేతలు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, వినుకొండ ఎమ్మెల్యే వీరాంజనేయులు ఉన్నారు. అయితే పత్తిపాటి పుల్లారావు గతంలో మంత్రి పదవి చేశారు. సీనియర్లలలో ఇటు పార్టీ అభివృద్ధికి, అభివృద్ధికార్యక్రమాలు చేయడంలో యరపతినేని ముందుంటారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఉన్నప్పటికీ ఆయన తొలి సారి ఎన్నికయ్యారు. అయితే వీరిలో యరపతినేని శ్రీనివాసరావు సీనియర్ నేత, గురజాల నియోజకవర్గం నుంచి 7 మార్లు పోటీ చేసి 4 సార్లు విజయం సాధించారు. 1994,2009,2014, 2024 లో విజయం సాధించారు. ఒక్క గురజాల నియోజవకర్గంలోనే కాకుండా పల్నాడు అభివృద్ధి లో కీలక భూమిక పోషించిన యరపతినేనికి మంత్రి పదవికి అన్నీ ప్రజాబలంతో పాటుగా, ముఖ్యమంత్రి చంద్రబాబు మెచ్చిన నేతగా అన్నీ అర్హతలు యరపతినేనికి ఉన్నాయని పల్నాడు ప్రజల భావనగా ఉంది.

## జర్నలిస్టుల సంక్షేమం కోసం

# ప్రభుత్వం కట్టుబడి ఉంది

**పల్నాడు, ఏప్రిల్ 12, (మనసులో మాట):** తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.చిలకలూరిపేట పెన్షనర్స్ అసోసియేషన్ హాల్లో జరిగిన సమావేశానికి తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బి శ్రీను నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని, ప్రస్తుత పరిస్థితుల్లో విలువలు దిగజారిపోతున్నాయని, విలువలు కాపాడే రోజులు రావాలని ఆశాభావవ్యక్తం చేశారు. జర్నలిస్టుల కోసం నా వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. జర్నలిస్టులు ఐక్యతగా ఉంటే ప్రెస్ క్లబ్ ఏర్పాటు తప్పకుండా చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెల్లూరు సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, వైస్ చైర్మన్ పిల్లి కోటి, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

**నిజాలు రాస్తేనే జర్నలిస్టులకు విలువలు పెరుగుతాయి.**

**శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్.**

సమాజంలో జర్నలిస్టులు నిజాలు రాస్తేనే జర్నలిస్టులకు విలువలు పెరుగుతాయని శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ తెలిపారు. అలా రాయడం వలన సమాజంలో ఉన్నటువంటి రాజకీయ నాయకులు, అదేవిధంగా ఇతర నాయకుల సహకారాలు అందుతాయన్నారు. ప్రస్తుతం కంప్యూటర్ యుగంలో ఏ క్షణానికి ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి ఉంది కాబట్టి జర్నలిస్టులు అందరూ హెల్త్ ఇన్సూరెన్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. వారి కుటుంబానికి అది భరోసాగా ఉంటుందన్నారు. సమాజం పట్ల అంకిత భావంతో పనిచేస్తూ ఇదే వృత్తిని నమ్ముకొని కొనసాగుతున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నా వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

**జర్నలిస్టులు ప్రతిపక్ష పాత్రను పోషిస్తున్నాయి: కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎం. రాధాకృష్ణ.**

రాష్ట్రంలో జర్నలిస్టులు ప్రతిపక్ష పాత్రను పోషిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఏం రాధాకృష్ణ తెలిపారు. రాజకీయ నాయకులు చేస్తున్నటువంటి తప్పులను, అదేవిధంగా సమాజంలో జరుగుతున్నటువంటి అనేక సమస్యలను వెలికితీయడంలో వారి పాత్ర చాలా ఘనమైనదని. ప్రభుత్వాలను దించే శక్తి జర్నలిస్టులకు ఉందని ఉద్ఘాటించారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించవలసిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని రాధాకృష్ణ తెలిపారు.

**ప్రజలకు అవగాహన కల్పించడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనది. సామాజికవేత్త మాదాసు భాను ప్రసాద్**

ప్రజలకు అవగాహన కల్పించడంలో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమైనదని, సమాజంలో జరుగుతున్నటు వంటి అనేక సమస్యలను ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళు న్నారని, భారతదేశంలో నాలుగోవ మూల స్తంభమైన మీడియా లేకపోతే అరాచకాలు పెరిగిపోతాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మీడియా వ్యవస్థ పెరిగిపోయిందని దానిలో వాస్తవాలు ఎక్కువగా ఉండాలన్నారు. ఇటీవల కాలంలో కల్పితాలు ఎక్కువగా అయ్యాయి, అలా చేయడం వలన సమాజాములో వారి పట్ల చెడు అభిప్రాయాలు ఏర్పడతాయని తెలిపారు.

**తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం కోసం నిత్యం కృషి చేస్తాను. మేడవరపు రంగనాయకులు.**

నలుదిశలా వార్తల సమాహారాన్ని ప్రజలకు హారంగా అందించి మార్పు కోసం తపించే జర్నలిస్టులు .. వారి కుటుంబాల్లో మార్పు కోసం ఏనాడూ పాకులాడరు. అందుకే జర్నలిస్టుల కుటుంబాలకు చేయూతగా నిలించేందుకు మేము కృత నిశ్చయంతో ముందుకొచ్చాము. ఉభయ తెలుగు రాష్ట్రాలలో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని "ఐక్యత - సంక్షేమం - భరోసా" నినాదాలతో 'తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం' ఏర్పాటుకు అంకురార్పణ జరిగిందని తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు అన్నారు. ప్రతీ తెలుగు జర్నలిస్టు కు సామాజిక రక్షణ, ఆర్థిక రక్షణ, ప్రాణ రక్షణ, ఆరోగ్య రక్షణ తప్పనిసరి. అందులో భాగంగా తెలుగు జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా ప్రజల గళాన్ని తన కలంగా మార్చుకుని వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన జర్నలిస్టులకు 'తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం' ఉగాది పురస్కాలతో పట్టం కట్టిందని , గతంలో మాదిరిగా ఈ ఏడాది కూడా ఉత్తమ తెలుగు జర్నలిస్టు పురస్కారాలు అందిస్తున్నారు. చిలకలూరిపేట నియోజకవర్గ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన కమిటీ సభ్యులు నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టుల సంక్షేమానికి కృషిచేయాలని రంగనాయకులు సూచించారు.

తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం కోసం నిరంతరం కృషి చేస్తాను, ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన తాము అనుకున్న లక్ష్యానికి చేరువ అవుతామని పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి ఉగాది పురస్కారాలు అందజేస్తున్నామని తెలిపారు. జర్నలిస్టులకు ఒక భరోసా కల్పించేందుకు ఒక ఆలోచనత్మకంగా ముందుకు వెళ్తున్నామని రానున్న రోజుల్లో మరింత బలంగా ముందుకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బోడపాటి సుబ్బారావు రాజుపాలెం కోటేశ్వరరావు, హనుమంతాచారి, చిలకలూరిపేట నియోజకవర్గ నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు తుళ్లూరు సుధాకర్ రావు, గౌరవ సలహాదారులు కొండ్రముట్ల నాగేశ్వరరావు, అధ్యక్షులు తుర్లపాటి వెంకట నగేష్, ఉపాధ్యక్షులు బత్తుల విక్రమ్, ప్రధాన కార్యదర్శి గొట్టిపాటి సీతారామయ్య, సహాయ కార్యదర్శి బి. రాంబాబు నాయక్,కోశాధికారి చందవరం హరిప్రసాద్ తోపాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



### ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు

## పకడ్బందీ ఏర్పాట్లు చేయండి

### - జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**నరసరావుపేట, ఏప్రిల్ 12( మనసులో మాట)..** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా జిల్లా అధికారులను ఆదేశించారు. ఆదివారం ముఖ్యమంత్రి జిల్లా పర్యటన పైన అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈనెల 15వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఉన్నందున అధికారులు సన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా చేసి విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమరావతి ప్రాంతంలో పర్యటించనున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, విజయవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. హెలిపాడ్, నిరంతర విద్యుత్ సరఫరా త్రాగునీరు, శానిటేషన్, మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి అని అధికారులను ఆదేశించారు.

### పోలీస్ స్టేషన్ లో సిఐ చిన్న మల్లయ్య పై

## చప్పిడి రాము ఫిర్యాదు




**కారంపూడి, ఏప్రిల్ 12( మనసులో మాట)..** కారంపూడి పోలీస్ స్టేషన్ లో సిఐ చిన్న మల్లయ్య పై చప్పిడి రాము ఆదివారం ఫిర్యాదు చేశారు.. వైసిపి హయాం 2024లో కారంపూడి పోలీస్ స్టేషన్ లో సిఐగా బాధ్యతలు స్వీకరించిన కొన్ని రోజులకి పట్టణంలోని ఓ టీ స్టాల్ వద్ద టీ తాగుతున్న చప్పిడి రాముపై దురుసుగా ప్రవర్తించి, రివాల్వర్ పెట్టి బెదిరించిన ఘటనలో సీఐ చిన్న మల్లయ్య పై మంత్రి నారా లోకేష్ కు ఇటీవల చప్పిడి రాము ఫిర్యాదు చేసిన విషయం అందరికి తెలిసిందే.. దీంతో మంత్రి నారా లోకేష్ స్పందించరు... మంగళగిరిలోని సిఐడి కార్యాలయంలో పనిచేస్తున్న సీఐ చిన్న మల్లయ్యను పోలీస్ అధికారులు సస్పెండ్ చేశారు. దీంతో చప్పిడి రాము ఇలాంటివారిని పూర్తిగా విధులు నుండి తొలగించాలంటూ కారంపూడి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో కారంపూడి ఎస్ఐ వాసు కు చప్పిడి రాము పిర్యాదు చేశారు. కారంపూడి మండలంలో తెలుగుదేశం పార్టీలో కీలక నేతక వ్యవహరిస్తున్న సమయంలో తనపై అక్రమ కేసులు బనాయించాలని ఉద్దేశంతో సిఐ చిన్న మల్లయ్య ఆ విధంగా పన్నాగం పన్నాడని చప్పిడి రాము మండిపడ్డాడు. టీ తాగడానికి వచ్చిన తనపై ఆలా ప్రవర్తించడం చాలా బాధ వేసింది అన్నారు. అలాంటి సిఐ పై కఠినంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని అయన కోరారు. కార్యక్రమంలో గొల్ల సురేష్ యాదవ్, కటికల బాలకృష్ణ, నాగారపు రాముడు, బాణావత్ బాలునాయక్ తదితరులు పాలుగోన్నారు.

# పెదకూరపాడు నియోజకవర్గంలో అడుగడుగునా నా మార్క్ కనిపిస్తుంది

### - రెండు సంవత్సరాలలో మీరు ఏమి అభివృద్ధి చేశారు అంటూ ప్రస్తుత ఎమ్మెల్యే ని ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



**పల్నాడు, ఏప్రిల్ 12, (మనసులో మాట):** ఇదిగో నేను చేసిన అభివృద్ధి చూడు, రెండు సంవత్సరాలలో పెదకూరపాడు నియోజకవర్గం లో మీరు ఏమి అభివృద్ధి చేశారు. అంటూ మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ని ప్రశ్నించారు. పెదకూరపాడు నియోజకవర్గం లో అడుగడుగునా నా మార్క్ కనిపిస్తుందని , ప్రజలను అడిగితే మీకే తెలుస్తుందన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశంతో నియోజకవర్గం లో మంచిపనులు చేసి సద్వినియోగం చేసుకోవాలన్నారు. అవాకులు - చవాకులు పేలితే ఇక్కడ ఎవరు ఊరుకోరాని అన్నారు. బెల్లంకొండ - అమరావతి రోడ్డు నేనే సాంక్షన్ చేయించా , వై యస్ జగన్మోహన్ రెడ్డి చేతులు మీదుగా శంకుస్థాపన చేయించి ఎలక్షన్ టైం కి కల్వర్టులు, సైడ్ డ్రైన్స్, రోడ్డు వెడల్పు, కొంతమేర తారు కూడా వేసి సగానికి పైగా పనులు పూర్తి చేసాము అన్నారు. నియోజకవర్గంలో682.58 కోట్లతో అభివృద్ధి, 1483.24 కోట్లతో సంక్షేమ జరిగిందని వివరించారు. రెండు సంవత్సరాలు కరోనతో దేశం మొత్తం సతమతం అవుతున్న ఆంధ్రప్రదేశ్ లో జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏ సంక్షేమం ఆగలేదు అని తెలిపారు. అమరావతి - బెల్లంకొండ రోడ్డు పనులు, అమరావతి - తుళ్లూరు రోడ్డు పెదమద్దురు బ్రిడ్జి మంజూరు చేయించడం , మాదిపాడు కృష్ణ నదిపై హైలెవల్ బ్రిడ్జి, క్రోసూరు పాలిటెక్నిక్ కాలేజీ నిర్మాణం, అచ్చంపేటలో నూతన పోలీస్ స్టేషన్, పీహెచ్ సి నిర్మాణం, జలజీవన్ మిషన్ తో ఇంటింటికి కుళాయి, ఆర్ అండ్ బి పంచాయతీ రాజ్ తారు రోడ్లు, ప్రతీ గ్రామంలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ ల నిర్మాణం, ప్రజల ఆరోగ్య దృష్టిలో ఉంచుకొని పీహెచ్ సి సిహెచ్ సి ల నిర్మాణం అభివృద్ధి , నాడు నేడు కార్యక్రమంతో పాఠశాలల అభివృద్ధి, ప్రతీ గ్రామంలో సీసీ రోడ్లు, సిసిడ్రైన్స్ నిర్మాణం, కమ్యూనిటీ హాల్స్, షాదీఖానా లు, అంగన్వాడీ కేంద్రాలు నిర్మాణం చేపట్టి నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని వివరించారు. తుళ్లూరు మండలం లోని రైతులు వద్ద భూమి తీసుకొని ఇప్పటి వరకు వాళ్ళకి ఎటువంటి న్యాయం చేయని మీరు నాకు స్టాండ్ అడుగుతుంటే నవ్వొస్తుందన్నారు. ముందు ఆ ప్రాంత ప్రజలకు న్యాయం చేసిన తర్వాత మిగతా భూమిని స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పెదకూరపాడు నియోజకవర్గం పరిశీలకులు మురళిధర్ రెడ్డి, వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నరసరావుపేట ఎస్.ఎస్.ఎన్ కళాశాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

### - ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు




**పల్నాడు,ఏప్రిల్ 12 (మనసులో మాట):** నర్సరావుపేట సుబ్బరాయ & నారాయణ కళాశాల 1976-79 బ్యాచ్ బి.కాం పూర్వ విద్యార్థుల ద్వితీయ అపూర్వ సమ్మేళన కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో జరిగింది. ఈ ఆత్మీయ కలయికకు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్యఅతిథిగా విచ్చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దశాబ్దాల క్రితం విడిపోయిన మిత్రులందరూ ఒకే వేదికపైకి రావడం చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని కొనియాడారు. చదువుకున్న కళాశాల మీద మమకారంతో, పాత జ్ఞాపకాలను నెమరువేసుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించుకోవడం ద్వారా పూర్వ విద్యార్థులు సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చారని అభినందించారు. దాదాపు 45 ఏళ్ల క్రితం నాటి స్నేహితులను కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ కళాశాల రోజులను గుర్తు చేసుకుంటూ ఎంతో భావోద్వేగానికి లోనయ్యారు. ఒకరి యోగక్షేమాలను మరొకరు అడిగి తెలుసుకుంటూ ఆత్మీయంగా గడిపారు. ఈ కార్యక్రమంలో 1976-79 బి.కాం బ్యాచ్ పూర్వ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు, నాటి గురువులు మరియు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిలకలూరిపేటలో అడ్వకేట్ దారుణ హత్య

### - నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు



**చిలకలూరిపేట, ఏప్రిల్ 12, ( మనసులో మాట)..** చిలకలూరిపేట మండలం యడవల్లి గ్రామ సమీపంలో జరిగిన అడ్వకేట్ శ్రీరామ హరిప్రసాద్ హత్య కేసును చిలకలూరిపేట రూరల్ పోలీసులు 48 గంటల్లోనే ఛేదించారు. వివాహేతర సంబంధం మరియు కుటుంబ కలహాల నేపథ్యంలోనే ఈ హత్య జరిగినట్లు నరసరావుపేట లిడీఎస్పీ ఎం. హనుమంతరావులి మీడియాకు వెల్లడించారు. ఈ కేసులో ప్రధాన నిందితులు ఉసర్తి వెంకట కోటయ్య, కొండారెడ్డి శ్రీనివాసరావులను పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి ఇనుప రాడ్డు, బైక్ మరియు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మృతుడు హరిప్రసాద్ మార్కాపురం బార్ అసోసియేషన్‌లో అడ్వకేట్‌గా పనిచేస్తున్నారు. నిందితుడైన కోటయ్యకు, హరిప్రసాద్ భార్య నాగజ్యోతికి మధ్య ఉన్న అక్రమ సంబంధమే ఈ ఘాతుకానికి దారితీసింది. తన భర్త వేధిస్తున్నాడని నాగజ్యోతి చెప్పడంతో, అతడిని అడ్డు తొలగించుకోవాలని కోటయ్య పథకం వేశాడు. ఈ క్రమంలో తన స్నేహితుడు శ్రీనివాసరావు సహాయంతో హరిప్రసాద్‌ను నరసరావుపేటకు పిలిపించి, మద్యం సేవించిన అనంతరం యడవల్లి వద్ద నిర్మానుష్య ప్రాంతంలో ఇనుప రాడ్డుతో తలపై కొట్టి అతి దారుణంగా చంపారు. ఆపై ప్రమాదంగా చిత్రీకరించేందుకు మృతదేహంపై స్కూటీని నెట్టి నిందితులు పరారయ్యారు. ఎటువంటి ఆధారాలు లేని ఈ కేసును పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఆదేశాల మేరకు రూరల్ సీఐ బి. సుబ్బానాయుడు, ఎస్ఐ అనిల్ కుమార్ , ఎస్సై లేఖా ప్రియాంక, యడ్లపాడు ఎస్సై టి .శివ రామ కృష్ణ, ఏఎస్ఐ శ్రీనివాస రావు, హెడ్ కానిస్టేబుళ్లు వెంకట రావు, సాంబయ్య నాయక్, దేవ రాజు, కానిస్టేబుళ్లు బోసుబాబు, జాని భాష, రత్న కిషోర్, సుబ్బారావు, నాగేశ్వర రావు జిల్లా యస్.పి. అత్యంత చాకచక్యంగా దర్యాప్తు చేసి నిందితులను పట్టుకున్నారు. సమర్థవంతంగా పనిచేసి నిందితులను అరెస్ట్ చేసిన పోలీసు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించటం జరిగిందని, అదేవిధంగా డీఎస్పీ కూడా అభినందించి రివార్డుకు పంపించడం జరిగిందని తెలిపారు.